శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ఎట్టకేలకు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు ధ్వంసం



**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సచివాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో తాళాలు పగుటగొట్టే కార్యక్రమాన్ని ఎట్టకేలకు నిర్వహించారు. ఈ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు సమీపంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న పథకం ఏజెన్సీల ద్వారానే వీరికి కూడా భోజనం అందించే కార్యక్రమాన్ని అధికారుల పర్యవేక్షణలో చేపడుతుఎన్నారు. ఒకవైపు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ న్యాయమైన కోర్కెల కోసం నిసన చేస్తుంటే మరోవైపు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలు తెరిపించేలా చర్యలు తీసుకోవడం గమనార్హం.

## టీడీపీతో బిడ్డల భవిష్యత్తు మారినట్టే



**నెల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త- వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మన బిడ్డల భవిష్యత్తు మారినట్లేనని అబ్దుల్ అజీజ్ ఉద్ఘాటించారు. బుధవారం నగరంలోని నారాయణ మెడికల్ కాలేజీ నందు నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ 3,4,6,8,9,10 డివిజన్ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ గత ఎన్నికలకు, రానున్న ఎన్నికలకు భూమి ఆకాశానికి ఉన్న తేడా ఉందని, నేటి ఎన్నికలు పూర్తిగా కార్పొరేట్ ఎన్నికలు అయిపోయాయని అన్నారు. మన కర్మలను బట్టే ఫలితాలు ఉంటాయని మనం చేసే పనులను బట్టే మన భవిష్యత్తు మారబోతోందని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కాకర్ల తిరుమల నాయుడు, మాజీ కార్పొరేటర్ పొత్తూరి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరు సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన అధికారులు



**అల్లూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త** అల్లూరులోని సబ్‌స్టేషన్‌ను బుధవారం విద్యుత్‌శాఖ టెక్నికల్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్.సుబ్బరాజు పరిశీలించారు. అనంతరం విద్యుత్‌శాఖ ఎఇ షరీ ఫ్‌తో కలిసి సబ్‌స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. ఏవైనా సమస్యలు వుం టే వినియోగదారులు 1912 కాల్‌సెం టర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. ఈయన వెంట వి ద్యుత్‌శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారుల అంశంపై రాజ్యసభలో ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు సిటీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త** నెల్లూరులోని జాతీయ రహదారి-16 పై అండర్ పాస్‌లు, ప్లైఓవర్లను ఎప్పటిలోగా పూర్తి చేస్తారని రాజ్యసభలో ఎంపీ, నెల్లూరు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. 2019లో ఎన్‌హెచ్‌ఏఐ(జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ) ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా గొలగమూడి జంక్షన్, చింతారెడ్డిపాలెం జంక్షన్ వద్ద రెండు వెహికల్ అండర్ పాస్‌లు, బుజబుజ నెల్లూరు వద్ద రెండు ప్లైఓవర్ల నిర్మాణానికి ఏదైనా ప్రతిపాదన ఉంటే పై ప్రాజెక్టులపై ఎన్‌హెచ్‌ఏఐ సర్వే పూర్తి చేయడంలో జాప్యానికి గల కారణాలు తెలపాలన్నారు. సర్వేను ఏ తేదీలోగా పూర్తి చేస్తారు. ఎన్‌హెచ్‌ఏఐ డీపీఆర్‌ను ఎప్పుడు ప్రారంభిస్తుందని అడిగారు. అండర్ పాస్‌లు, ప్లైఓవర్లను ఎప్పటిలోగా పూర్తి చేస్తుందన్న వివరాలు కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర రోడ్డు, రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితన్ శ్రీరామ్ గడ్కరీ సమాధానమిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా గొలగమూడి జంక్షన్, సుంద రయ్యకాలనీ జంక్షన్, బుజబుజ నెల్లూరు వద్ద ఎన్‌హెచ్-16లో అభివృద్ధి పనులను ఇప్పటికే గుర్తించా మన్నారు. గొలగమూడి జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్(వీయుపీ), నెల్లూరు టి-జంక్షన్(బుజబుజ నెల్లూ రు)వద్ద ప్లైఓవర్, సుందరయ్య కాలనీ జంక్షన్ వద్ద సర్వీసు రోడ్డు నిర్మాణ పనులు మంజూరయ్యాయన్నారు. చింతారెడ్డిపాలెం జంక్షన్‌లో వెహికల్ అండర్ పాస్(వీయుపీ) నిర్మాణ ప్రతిపాదన పరిశీలనలో లేదని వివరించారు.

## పిఇటిలు, సర్పంచ్‌లతో ఆడుదాం ఆంధ్రా సమీక్షా సమావేశం



**వింజమూరు ,డిసెంబర్20,ప్రభాతవార్త :**వింజమూరు మండలంలో ఆడుదాం ఆంధ్రా ప్రక్రియ నిర్వహణకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో ఎంపిడిఒ ఎం.రాజేష్‌బాబు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈనెల 26నుండి అన్ని గ్రా మ సచివాలయాల పరిధిలో ఆటల పో టీలు జరిపించేందుకు అవసరమైన ప్రణాళికలను చర్చించారు. గ్రామసచివాలయాల వారీగా మైదానాలను సిద్ధం చేయాలని పిఇటిలతో సూచించారు. వింజమూరు కేంద్రంగా జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్ ఎదురుగా ఉన్న గ్రౌండ్ , చాకలికొండ, ఊటుకూరు, బుక్కాపురం గ్రామాల్లోని మైదానాలను ఆటల పోటీల సమయానికి సర్వం సిద్ధం చేయాలన్నారు. 5అంశాలకు సంబంధించిన క్రీడలకు గాను క్షేత్ర స్థాయిలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్లగొండ్ల సృజన, చింతలపాళెం సర్పంచ్ దాట్ల రమణారెడ్డి, పిడి ప్రభాకర్‌రెడ్డి, పిఇటి మండాది తిరుపాలురెడ్డి, బుక్కాపుం ఉపసర్పంచ్ కాటంరమణారెడ్డి , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బండగానిపల్లిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన మేకపాటి

**ఉదయగిరి,డిసెంబర్20,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని శకునాలపల్లి,బండగానిపల్లి గ్రామాలలో ఉదయం 7గంటలకు ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో మమేకమైన ఆయన గ్రామంలోని సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు.గ్రామానికి అవసరమైన ఏవిధమైన సహాయం కావాలన్నా తనకు తెలియజేయాలని తెలిపారు.గ్రామంలోని మహిలళతో సమావేశమైన ఆయన వైయస్సార్‌సిపి పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను,సచివాలయాల అవసరత ను,స మస్యను పరిష్కరించుకోవడానికి ఎవరినీ కలవాలని రేషన్‌కార్డు,భూసమస్య లు,రోడ్లు,విద్యు త్,తగిన డాక్యుమెంట్లతో సచివాలయాలకు వెళ్లాలని సూచించారు.కొందరు మహిళలు ఆయన దృష్టికి నీరు,రోడ్ల సమస్యను తీసుకుని రాగా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, అక్కుల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రబ్బీ పోటీలకు భానుప్రియ



**రాపూరు,డిసెంబరు20ప్రభాతవార్త** జాతీయ స్థాయిలో భువనేశ్వర్‌లో జరిగే జాతియ స్థాయి రబ్బీ పోటీలకు రాపూరు ప్రభుత్వ బాలికలఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్.బానుప్రియ ఎంపికైనది. అండర్ 14 విభాగంలో స్కూల్ గేమ్ రబ్బీ నందు 18,19,20వ తేదిలలో కర్నూలు లోని ఆదర్శ విద్యాలయం ప్రాంగణంలో జరిగన రాష్ట స్థాయి రబ్బీ పోటీలలో బానుప్రియ గెలుపోంది.22 నుండి 26 వరకు భువనేశ్వర్‌లో జరిగే జాతియ స్థాయి రబ్బీ పోటీలలో ఆమె పాల్గొననుంది. భానుప్రియను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కె. లీలా కుమార్, పి.డి డాక్టర్ విజయ కుమారి అభినందించారు.

# ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాలకు ఏర్పాట్లు పూర్తిచేయాలి



**నెల్లూరు అర్బన్,డిసెంబర్20,ప్రభాతవార్త** తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో బుధవారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచిజిల్లా కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ హాజరైయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 26నుండి నిర్వహఇంచనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాలు గ్రామ,మడల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో అన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.,క్రీడలు ప్రారంభానికి 2రోజుల ముందుగానే అందరికీ తెలిసేలా 2కె,3కె రన్ పోటీలను నిర్వహించాలన్నారు.కబడ్డీ,కోకో,క్రికెట్, బ్యాడ్మెంటన్,వాలీబాల్ క్రీడలను సంబంధించిన క్రీడా వస్తువుల కిట్స్ పంపిణీ కూడా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.క్రీడా నిర్వహణకు అవసరమైన సిబ్బంది కేటాయింపు ప్రక్రియ కూడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్,అధికారులను ఆదేశించారు.క్రీడా మైధానాల్లో క్రీడాకారులకు అసరమైన త్రాగునీరు,భోజన వసతితో పాటు టాయిలెట్స్ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.15ఏళ్లకు పైబడిన పురుషులతోపాటు మహిళలు కూడా ఈ పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు.

## మేకపాటి కాన్వాయ్‌ను అడ్డుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలు



**వింజమూరు ,డిసెంబర్20,ప్రభాతవార్త :** వింజమూరులో బుధవారం ఉదయగిరి వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కాన్వాయిని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు అడ్డుకున్నారు.తమ సమస్యల పరిష్కారంలో భాగంగా స్థానిక ఐసిడిఎస్‌కార్యాలయం నుండి అంగన్‌వాడీలు బిక్షాటనకు పట్టణంలోకి వస్తున్న సమయంలో జలదంకి నుండి ఉదయగిరికి వెళుతున్న రాజగోపాల్‌రెడ్డి కాన్వాయిని చూసిన అంగన్ వా డీలు ఒక్కసారిగా అడ్డుకున్నారు. దాంతో రాజగోపాల్‌రెడ్డి కారు దిగి అంగన్‌వాడీ నాయకులతో మాట్లాడారు. యూనియన్ అధ్యక్షురాలు శారద మాట్లాడుతూ ఈనెల 12నుండి అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే పక్కరాష్ట్రానికికంటే అంగన్‌వాడీలకు మెరుగైన వేతనం అందిస్తానని చెప్పినప్పటికీ నేడు ఆచరణలో లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యువిటీ అమలు చేయాలని, కనీసవేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, మినిసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దుచేయాలని , ఆగిన సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే ఇవ్వాలని తదితర సమస్యలతో రాష్ట్ర మొత్తం 9రోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం నుంచి సానుకూలంగా సమాధానం రాలేదన్నారు. అంగన్‌వాడీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ అజెండా అన్నారు. అంగ న్‌వాడీల సమస్యలు కూడా పరిష్కరిస్తారని ఎలాంటి ఆందోళన చేయాల్సిన అవసరం లేదన్నారు. అంగన్ వాడీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. సిఐటియు గౌరవాధ్యక్షుడు కామాక్షయ్య, మండల కార్యదర్శి భాస్కర్‌రెడ్డి , అంగన్‌వాడీ యూనియన్‌నాయకులు పావని, సీతాదేవి, వసుంధర , అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు తొలగించిన అధికారులు



**రాపూరు,డిసెంబరు20ప్రభాతవార్త** అంగన్‌వాడీ కార్యకర్త లు,హెల్ప్‌ర్‌లు సమ్మెను నీరుగార్చేలా ఐసిడిఎస్ అధికారు లు,రెవెన్యూ,పంచాయితీఅధికారులతో కలసి అంగన్ వాడీ కేంద్రాలకు వేసి వున్న తాళాలను బుదవారం తొలగించారు. మండల కేంద్రమైనరాపూరులోని పడమర వీధి,బిసి కాలనీ, కొత్తపేట,అరుంధతీయ వాడ,హరిజన వాడ అంగన్‌వాడీ కేంద్రలకు వేసివున్న తాళాలను ఐసిడిఎస్ సిడిపిఓ సునంద, సూపర్‌వైజర్ శారదా దేవి, గ్రామ రెవెన్యూ అధికారి సందీ ప్,సచివాలయసెక్రటరీ అశోక్‌లు తొలగించి వారు కొత్త తా ళాలను వేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ సునంద మాట్లాడుతూప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు వున్న తాళాలను తొలగించి కొత్త తాళలు వేసి సచివాలయంవారికి అంద జేసు న్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెలో వున్నంత కాలం సచివాలయం సిబ్బందిపర్యవేక్షణలో చిన్నారులకు పౌష్టికాహారం అందించనున్నట్లు ఆమె తెలిపారు.

## ఎమ్మెల్యేని ప్రసన్నకుమార్‌రెడ్డిని కలిసిన జిల్లా ట్రేడ్ యూనియన్ నేత



**బుచ్చి డిసెంబర్ 20 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి మండలం రేబాల నెహ్రూనగర్ కాలనీకి చెందిన పోతిరెడ్డి నాగసుబ్బారెడ్డిని వైసిపి జిల్లా ట్రేడ్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేయడం జరిగింది. ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షులు నాగసు బ్బారెడ్డితో సహా రేబాల ఎంపిటిసి స భ్యురాలు పి .రమణమ్మ,రేబాల మాజీ సర్పంచ్ శ్రీనివా సుల రెడ్డి, సచివాలయాల కన్వీనర్ హరిప్రసాద్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి,నిరంజన్‌బాబురెడ్డి,కృష్ణారెడ్డి శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని కలిసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తనకు ట్రేడ్ యూని యన్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు పదవికి వన్నెతెచ్చేలా కృషి చేస్తానని సుబ్బారెడ్డి అన్నారు.

# ఉపాధి హామీ సిబ్బందికి శిక్షణ



**వింజమూరు ,డిసెంబర్20,ప్రభాతవార్త** :వింజమూరు ఉపాదిహామీ కార్యాలయంలో ఉదయగిరి క్లస్టర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.గాయత్రీదేవి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024-25సంవత్సరానికి సంబంధించి ఉపాదిహామీ పథకంలో కొత్తపనులు గుర్తించడంపై సిబ్బంది తెలుసుకోవాల్సిన విషయాలను వివరించారు. జిఐఎస్‌టీమ్ లీడర్ జి.సుధాకర్ , ఎపిఒ ,ఇసి ,టిఎ,బిఎఫ్‌టిలు కొత్తపనులు గుర్తించడంలో క్లాట్ యాప్‌లో కొత్తపనులను నమోదు చేయాలన్నారు. నియోజకవర్గంలో మండలానికి 5పనులను అమృత్‌సరోవర్ కింద ప్రారంభించాలన్నారు. మినీ అమృత్ సరోవర్స్ మండలానికి 50గుర్తించాలన్నారు. ఫారంపాండ్స్ రైతుల పొలాల్లో 500పనులు చేపట్టాలన్నారు. మండలానికి 200 ఎకరాల్లో పండ్లతోటల పెంపకానికి రైతులను ప్రోత్సహించాలన్నారు. అందులో ఎస్సీ, ఎస్టీలు 50శాతం ఉండేలా చూడాలన్నారు. కొత్తపనులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈకార్యక్రమంలో 8మండలాల ఎపిఒలు, ఇసిలు, ఎఫ్‌ఎలు, టిఎలు పాల్గొన్నారు.

# మత్స్యకారులతో ఎమ్మెల్యే అనిల్ ఆత్మీయ సమావేశం

**నెల్లూరు సిటీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని మూలాపేట జంగమ భవన్‌లో నగర నియోజకవర్గానికి చెందిన మత్స్యకారులతో నగర ఎమ్మెల్యే డాక్టర్ పి.అనిల్‌కుమార్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ మత్స్యకారులకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు జిల్లాకు చైర్మన్ పదవి ఇచ్చారని గుర్తు చేశారు. మత్స్యకారులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024లో మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునే విధంగా మత్స్యకారులందరూ ఆలోచన చేసి దీవెనలందించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్కాఫ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్, జంగమ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వావిలేటి ప్రసన్న, మత్స్యకార మార్కెట్ సొసైటీ నగర అధ్యక్షురాలు పిల్లిమిట్ల అరుణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు మానికల సునీల్, నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు చాట్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన



**బిట్రగుంట, డిసెంబరు 20 ప్రభాతవార్త** కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కలిగించే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. బోగోలు, విశ్వనాధరావుపేట మేజర్ పంచాయతీలలో గ్రామసర్పంచ్‌లు పందిపాటి అనిత, గందూరు మంజుల నేతృత్వంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు విచ్చేసిన ప్రచార రథం ద్వారా కేంద్రం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పేద, బడుగు, బలహీనవర్గాల వారికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో లబ్దిపొందుతున్న వారి గణాంకాలను ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావుతో పాటు మండల బిజెపి అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకంపై అవగాహన ర్యాలీ



**బిట్రగుంట, డిసెంబరు 20 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేటలోని జిల్లా పరిషత్ ప్లస్ 2 బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే అనార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అక్షయ ఉమెన్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు జి.బాలశైలజ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీలో జిల్లా పరిషత్ ప్లస్ 2 బాలికల ప్రిన్సిపాల్ గంగాధర్, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాధ్ ఠాగూర్, విద్యార్థులు పాల్గొన్నారు. ప్లాస్టిక్ వినియోగిస్తే పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని దీని వల్ల క్యాన్సర్ వంటి ప్రబులుతాయని హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి గుడ్డ సంచులు ఉపయోగించేలా విద్యార్థులు ప్రజల్లో అవగాహన కలిగించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల మానసికోల్లాసం కోసం క్రీడలు ఎంతగానో దోహదపడతాయి



**కావలి రూరల్, డిసెంబరు 20 ప్రభాతవార్త** దివ్యాంగుల మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతగానో దోహపడతాయని కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. 58వ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కావలి షాదీమంజిల్ ఆవరణలో జాతీయ దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, ముసునూరు దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. దివ్యాంగులు ఏ విషయంలోనూ తక్కువ కాదని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. దివ్యాంగుల అభ్యున్నతికి మండవ వెంకట్రావు అహర్నిశలు పాటుపడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా వారి హక్కుల సాధనకు ఎన్నో పోరాటాలు చేస్తున్నారని అభినందించి ఎల్లవేళలా అండగా వుంటానని తెలిపారు. మండవ వెంకట్రావు మాట్లాడుతూ దివ్యాంగులకు నాశాయ శక్తులా అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సర కాలంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ద్వారా దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్‌చైర్స్, ఇయర్ మిషన్లు, చేతికర్రలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గతంలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో దివ్యాంగులకు ఎటువంటి ప్రోత్సాహకాలు అందకపోగా పెన్షన్లు కూడా తొలగించారన్నారు. దివ్యాంగులు ఎవరికైనా పెన్షన్లు తొలగించి వుంటే వారి కోసం న్యాయపోరాటానికైనా సిద్ధంగా వున్నానని తెలిపారు. దివ్యాంగులకు ఆస్తితో సంబంధం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, చేతికర్రలు, ఇయర్ మిషన్లు, దుప్పట్లు అందజేసి భోజన వసతి కల్పించారు. అనంతరం కావలి రెడ్‌క్రాస్‌కు దివ్యాంగులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు, రెడ్‌క్రాస్ సభ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు, దివ్యాంగులు పాల్గొన్నారు. ఆటల పోటీలలో గెలిచిన దివ్యాంగులకు బహుమతులు అందజేశారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలి



**కావలి రూరల్, డిసెంబరు 20 ప్రభాతవార్త** కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక రెడ్‌క్రాస్ భవనంలో గురువారం కావలి పట్టణ, కావలి మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని జెవివి కావలి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్‌కు కావలి పట్టణం, మండలం నుండి దాదాపు 40 పాఠశాలల నుండి ముగ్గురు విద్యార్థుల చొప్పున 120 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల విజయవంతానికి ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.

## ఈవీఎంలపై ఓటర్లు మరింత అవగాహన పెంచుకోవాలి




**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం బుధవారం కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ఈవీఎం మిషన్ ద్వారా ఓటు వేసే విధానంపై అవగాహన కార్యక్రమాన్ని తహసీల్దార్ ఎం. పద్మజ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు ఈ ఈవీఎం మిషన్ ద్వారా ఓటు ఏ విధంగా వేయాలి అనే విషయమై వారిలో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు మండలంలోని పోలింగ్ స్టేషన్ ప్రాంతాల్లో ఈ ఈవీఎంల డెమానిస్ట్రేషన్‌ను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా తాలూకా కార్యాలయ ప్రాంగణంలోని పలువురు అధికారులు ఈవీఎంల ద్వారా ఓటు ఎలా వేయాలో ప్రయోగాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధు, ఏఎస్ఓ చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, సబ్ ట్రెజరీ కార్యాలయ అధికారులు, వీఆర్‌వోలు, తదితరులు, ఉన్నారు.

## అంకితభావం , క్రమశిక్షణే.. న్యూలిటిల్ ఫ్లవర్




**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే చదువు ఒక్కటే కీలకమని, దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదువుకునేందుకు ప్రోత్సహించాలని ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాద్యమ పాఠశాలలో పాఠశాలను ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాల ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు వేడుకలను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ నందకిషోర్ ఎంతో అంకిత భావంతో క్రమశిక్షణగా ఈ పాతికేళ్ల ఈ పాఠశాలను నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఈ పాఠశాలలో 10వ తరగతిలో నూరుశాతం ఫలితాలను సాధించడం అభినందనీయమన్నారు. విద్యాబుద్దులు నేర్పే గురువు పిల్లలను దండించినప్పుడే ఆ పిల్లవాడు సమాజంలో ఒక మంచి పౌరుడుగా తయారవుతారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు క్రీడలకు కూడా శిక్షణ ఇప్పించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రస్తుతం సమాజంలో చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను మెరుగు పరచేందుకు జాబ్ ట్రైనింగ్ కూడా అందిస్తుందన్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణగా ఉండడం పట్ల తమకెంతో ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్న నందకిషోర్‌ను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలన్నారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మంచి పాఠశాల కోవూరులో ఉండడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని శాలువా, పూలమాల మెమెంటోతో ప్రత్యేకంగా నందకిషోర్ వై. అనిత దంపతులు సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు నృత్య రూపకాలు సభను ఎంతగానో అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసి ధన్యవాదాలు తెలిపిన సాయియశ్వంత్‌రెడ్డి



**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ కార్యదర్శిగా పదవి రావడానికి కారణమైన కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని దేవరం సాయియ శ్వం త్‌రెడ్డి కలిసి వినాయకుని ప్రతిమతో ప్రత్యేకంగా ఆయనను అభినందించారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## మండలానికి చేరుకున్న ట్యాబ్‌లు




**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** కోవూరు మండలానికి సంబంధించి మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్‌ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. గత సంవత్సరం కూడా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ ట్యాబ్‌ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. మరలా అదే సందర్భాన్ని పురస్కరించుకుని 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కోవూరు మండల ప్రాథమిక విద్యా కేంద్రానికి తొలి విడతగా 250 ట్యాబ్‌లు చేరుకున్నాయి.

## క్రీస్తు బోధనలు అనుసరణీయం



**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి అనుసరణీయమని , అంతర్జాతీయ ప్రసంగీకులు కె. శ్యామ్ కిషోర్ పేర్కొన్నారు. కోవూరులోని న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాద్యమ పాఠశాలలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులు చేసే ప్రతి పాప పరిహారం కోసం మానవుని అవతారంలో క్రీస్తు తానే స్వయంగా ఈ లోకంలో జన్మించి తన ప్రాణాన్ని అర్పించి శాశ్వతమైన పరలోక రాజ్యానికి మార్గం చూపించారన్నారు. ఆయన చూపించిన మార్గం అనుసరణీయమన్నారు. తోటి వరిపై ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండడమే క్రీస్తు సందేశమని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఏ వ్యక్తి అయితే అవధులు లేని ప్రేమను చూపిస్తూ ప్రతీకారం , ఈర్ష్య, అసూయ, ద్వేషం వంటివి మరచిపోతాడో అతడే నిజమైన మానవుడు అన్నారు. మనలోని ఆత్మీయ దుష్టను చల్లార్చేందుకే క్రీస్తు ఈ లోకంలో జన్మించి శాంతిని నెలకొల్పేందుకు కృషి చేశారన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ నందకిషోర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలలోని పరమార్థాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. అనంతరం చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో వై. అనిత , ఉపాధ్యాయులు ఉన్నారు.

## అడవి బిడ్డలకు ఆమడ దూరాన చదువు



**నెల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త– వైద్యం** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ తీసుకున్న నిర్ణయంతో గిరిజన బిడ్డలకు చదువు ఆమడ దూరాన ఉందని భారతీయ జనతా పార్టీరాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో పొట్లూరి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు గిరిజన బిడ్డలకు ప్రాథమిక పాఠశాలలో అందుబాటులో ఉండేవని, 3,4,5 తరగతులను హైస్కూల్లోకి మార్చడంతో గిరిజన బిడ్డలకు చదువు అందని ద్రాక్షలా మారిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత గిరిజనులపై కత్తి కట్టినట్టు గిరిజనులకు వ్యతిరేకంగా అనేక జీవోలు తీసుకొచ్చి గిరిజనుల గడుపు కొట్టారు. ముఖ్యంగా ఎన్ఎస్‌టీఎఫ్‌డీసీ రుణాల రద్దు, కళ్యాణ లక్ష్మీ పథకంలో వధువు, వరుడు పదో తరగతి పాస్ అయి ఉండాలని, దానికి జగన్‌మోహన్‌రెడ్డి చెప్పేది అలాగైనా గిరిజనులు చదువుకుంటారు అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గిరిజనుల నివాసాలకు దగ్గర పాఠశాల ఉంటే వారి చదువులు అంతంత మాత్రం ఇక దూరం వెళ్లి చదవడం అనేది ఎక్కడ అందువలన బాల బాలికలు చదువుకు దూరం అయ్యారని పేర్కొన్నారు. గిరిజన కాలనీలలో మౌలిక వసతులు లేక అల్లాడిపోతున్నారన్నారు. గిరిజనులకు నిర్మాణం చేసిన గృహాలకు తలుపులు, కిటికీలు, పూత పనులు చేయకుండా వదిలి వేస్తే మొండి గోడల ఇండ్లలో జీవిస్తున్నారని వెల్లడించారు. బేస్‌మెంట్ కట్టి వదిలి వేస్తే అదే బేస్‌మెంట్‌పై గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని వివరించారు. ఇవ్వన్నీ వదిలి బీసీ కులాల వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని శాసనసభలో తీర్మాణాలు చేసి కేంద్రానికి పంపుతారని, అలా కాకుడా ఏజన్సీ ప్రాంతంలోని చట్టాలను మైదానం ప్రాంతంలోని గిరిజనులకు వర్తింప చేయాలని తీర్మాణం చేసి కేంద్రానికి పంపి మైదానం ప్రాంతంలో గిరిజనులకు సహాయం అందించాలన్నారు. గృహ నిర్మాణ ఖర్చులను రూ.5లక్షలకు పెంచాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కనపర్తి నాగేంద్ర, ప్రసన్న లక్ష్మీ, ప్రదీప్‌రెడ్డి, యువకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టా రామానాయుడు 5 వర్ధంతి



**బుచ్చి డిసెంబర్ 20 ప్రభాతవార్త** జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు తండ్రి పుట్టా రామానాయుడు 5 వర్ధంతి కార్యక్రమాన్ని సుబ్రమణ్యంనాయుడు, ఆయన సతీమణి కౌన్సిలర్ పుట్టా లక్ష్మీ కాంతమ్మ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దఎత్తున్న అన్నదానం చేశారు. తల్లిండ్రుల విగ్రహాలను ఏర్పాటు చేసి ఏటా వారి వర్ధంతిని చేస్తు సుబ్రమణ్యంనాయుడు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈకార్యక్రమంలో వారి కుటుంబసభ్యులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## 8వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె



**కావలి, డిసెంబరు 20 ప్రభాతవార్త** న్యాయమైన కోర్కెల కోసం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 8వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ చాకలకొండ శారద, ఎస్.ప్రభావతి, కె.నాగమణి, టి.సుజాతలు పాల్గొని మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా చాకలకొండ శారద మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేస్తున్న డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఎన్నెన్నో ఉచిత పథకాలకు అయ్యే ప్రజాధనంలో ఈ ఖర్చు పెద్దలెక్కకాదన్నారు. బడ్జెట్‌కు ఏమి భారం కాదన్నారు. ఉద్యమాలకు పుట్టినిల్లు అయిన నెల్లూరు మహిళా లోకం తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని హెచ్చరికలు చేశారు. కావలిలోని ప్రజా, మహిళా, విద్యార్థి సంఘాలతో ఐక్యకార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. సిఐటియు నేతలు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## చుక్కల భూముల సమస్యను పరిష్కరిస్తా



**కావలి రూరల్, డిసెంబరు 20 ప్రభాతవార్త** కావలి పట్టణ కచ్చేరిమిట్టలో చుక్కల భూముల సమస్యను పరిష్కరిస్తానని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కచ్చేరిమిట్టకు చెందిన చుక్కల భూముల బాధితులు కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కచ్చేరిమిట్టలోని 1991బి, 1992, 1993 సర్వే నెంబర్లలోని ఇళ్ళ స్థలాలు చుక్కల భూములలో చూపిస్తున్నాయని తెలిపారు. తామంతా 60 సంవత్సరాల నుండి నివాసం వుంటున్న తమ ఇళ్లు, నివేశన స్థలాలు రిజిస్ట్రేషన్లు అయినప్పటికీ ఇంకా చుక్కల భూముల కింద వుండటంతో తగిన భద్రత, ఆర్థిక ప్రయోజనాలు ఏమి లేకుండాపోతున్నాయని తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి స్పందించి ఇంత వరకు మీ సమస్య నా దృష్టికి రాలేదని తెలిపారు. కావలి ఆర్డీవో ఫోన్‌లో మాట్లాడారు. పాత లేఅవుట్‌లో ఈ సర్వే నెంబర్లు పొందుపరిచి కలెక్టర్ ఆమోదం కోసం పంపిస్తామని ఆర్డీవో చెప్పారు. తాను వ్యక్తిగతంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మీ ఇళ్లు, నివేశన స్థలాలు చుక్కల భూముల నుంచి విడిపించే బాధ్యత నాదేనని వారికి హామీ ఇచ్చారు. యిర్మియా ప్రభాకర్, సందేశ్‌కుమార్, రత్నప్రసాద్, రామారావు, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ, శాంతి, అహింసలను తెలియజేసేదే క్రిస్మస్




**నెల్లూరు టౌన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త** ప్రేమ, శాంతి, అహింసలను తెలియజెప్పేది క్రిస్మస్ అని పీహెచ్‌సీ రాష్ట్ర కోశాధికారి, జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. బుధవారం పాత మున్సిపల్ కార్యాలయంలో వృద్ధాశ్రమంలో ఒమేగా ప్రేయర్ మినిస్ట్రీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏక కాలంలో అన్ని దేశాల్లో జరిగే క్రిస్మస్ సందర్భంగా పేదలు, బడుగు, బలహీన వర్గాలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. పండుగల సందర్భంగా తోటి వారికి భోజనం, నూతన వస్త్రాలను అందించడం బాధ్యతగా ప్రతి ఒక్కరూ స్వీకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్‌పర్సన్ డాక్టర్ గ్లోరీని అభినందించారు. గత 8 సంవత్సరాల నుంచి మైదుకూరు, నెల్లూరు, విజయవాడ, బద్రిపల్లిలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఎంతో చదువుకొని ఉద్యోగం చేయకుండా సేవా కార్యక్రమాలను గ్లోరీ నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలువైన బెడ్ షీట్లు, పండ్లు వృద్ధులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గ్లోరీ, అనుముల జయప్రకాష్, శ్వేత, సిరి, వృద్ధాశ్రమ నిర్వాహకులు సుందరం తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు కార్డులు ప్రింటింగ్‌కు దరఖాస్తు గడువు ఈనెల 24వరకు

**నెల్లూరు టౌన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కళాకారులకు గుర్తింపు కార్డులు ప్రింటింగ్ కోసం ప్రింటింగ్ ప్రెస్ అర్హత కలిగిన ప్రింటింగ్ ప్రెస్ తమ కొటేషన్లతో ఈనెల 24వ తేదీ లోపల డీబీసీడబ్ల్యూఓ కార్యాలయం నెల్లూరు వారికి అందేలా దరఖాస్తు చేసుకోవాలని డీబీసీడబ్ల్యూఓ వై.వెంకటయ్య బుధవారం ఒక ఒక ప్రకటనలో కోరారు. నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అనుమతితో గతంలో గుర్తించిన 130 మంది నాయిబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన అర్హులైన సంగీత విద్యాంసుల సమాచారాన్ని పంపడం జరిగింది. వారికి గుర్తింపు కార్డులు ప్రింటింగ్‌కు అవసరమైన మొత్తంను నెల్లూరు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారిత అధికార కార్యాలయానికి విడుదల చేయాలని కోరారు. పాత వాయిద్య కళాకారుల గుర్తింపు కార్డుల ప్రింటింగ్ నిమిత్తం 130 కార్డులకు గాను ఒక్కొక్కటి వంద రూపాయలు చొప్పున మొత్తం 13 వేల రూపాయలు పైబడి కొటేషన్ మించరాదని ఆయన స్పష్టం చేశారు. ఎవరైతే అతి తక్కువగా కొటేషన్ నమోదు చేస్తారో వారికి గుర్తింపు కార్డుల ప్రింటింగ్ ఆర్డర్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## తుఫాన్ బాధితులకు సరుకులు పంపిణీ



**సైదాపురం, డిసెంబర్ 20, ప్రభాతవార్త** మండలంలో పాలూరు చెరువు గిరిజన కాలనీ, రామసాగరం ఎస్టీ కాలనీలో ఆర్ఆర్‌డీఎస్ సంస్థ నిర్వాహకులు గంగిరెడ్డి ఆధ్వర్యంలో గుంజ్ సంస్థ సహకారంతో దాదాపు నలభై మంది గిరిజనులకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఆర్‌డీఎస్ సంస్థ అధ్యక్షులు గంగిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన మిచౌంగ్ తుఫాన్‌తో కురిసిన భారీ వర్షాలకు పనులు లేక ఇబ్బంది పడుతున్న పాలూరు చెరువు గిరిజన కాలనీ వాసులకు నిత్యవసర సరుకులను, దుప్పట్లను అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంజ్ సంస్థ టీమ్ సభ్యులు, ఆర్‌డీఎస్ సంస్థ సభ్యులు మస్తానయ్య పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో మెడల్ టెస్టు పేపర్లు పంపిణీ



**చేజర్ల డిసెంబర్ 20 ప్రభాతవార్త** మార్చిలో జరగనున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులకు ఉపయోగకరంగా మంచి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శాఖ ప్రచురింపబడిన 7 మోడల్ టెస్టు పేపర్లను ఎస్ఆర్వి గణపతిరెడ్డి,అల్లారెడ్డి,చెంచురత్నం జ్ఞాపకార్థం వారి సతీమణి రత్నమ్మ అందించిన ఆర్థిక సహాయంతో చేజర్ల మండలం అన్ని ఉన్నత పాఠశాలలు మరియు గురుకుల పాఠశాల ఉన్నత పాఠశాల విద్యార్థులకు చేజర్ల మండలం యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ మండల నాయకులు, ఎం.రవిబాబు, ఆర్వి కృష్ణారెడ్డి, ఎన్ .రమణయ్య,ఎ.సుబ్రమణ్యం, పి .నరహరి, బి . సునీల్‌కుమార్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సచివాలయ సిబ్బంది నిర్వహించడం సరికాదు



**చేజర్ల డిసెంబర్ 20 ప్రభాతవార్త:** చేజర్ల మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో మండల అధికారులు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టి సచివాలయ సిబ్బందిని ఆ కేంద్రాలలో విధులు నిర్వహించేలా చేయడం జరిగింది. చేజర్ల మండల బిజెపి నాయకులు బుధవారం అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. అయితే అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలు లేకపోవడం ఏమిటని సచివాలయ సిబ్బందిని ప్రశ్నించారు. అదే విధంగా సిబ్బంది,అధికారులపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తాళాలు పగలగొట్టి అంగన్‌వాడీ కేంద్రాలను తెరవడం సరికాదని అన్నారు. ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీ కార్యకర్తలు,హెల్పర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం గర్భవతులకు,బాలింతలకు, విద్యార్థులకు పౌష్టికాహారం అందడంలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఈదిశగా సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపినాయకులు బత్తల కృష్ణయ్య,కుంకు బాలయ్యనాయుడు, గుండాల విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి నేతకు నివాళులర్పించిన దొడ్డంరెడ్డి



**కొడవలూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త** కొడవలూరు మండలం వేగూరు పంచాయితీ పల్లిపాలెంకి చెందిన ఎనిమిదో వార్డు సభ్యులు నెల్లూరు పద్మావతి భర్త వైసిపి నేత శ్రీనివాసులు ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహామండలి సభ్యులు దొడ్డం రెడ్డి నిరంజన్‌బాబురెడ్డి బుధవారం వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలలతో నివాళులర్పించారు.కుటుంబసభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పి .పార్వతి,జెడ్పిటిసి కె .శ్రీలత, ఉపసర్పంచ్ తిరిపాల్, వైసిపి సీనియర్‌నాయకులు టి.చంద్రశేఖర్ ,టి .మహేష్,చంద్రశేఖర్,అమర్, అనీల్,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాముల పూజలకు హాజరైన పసుపులేటి



**కావలి రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అల్లిగుంటపాలెం గ్రామంలో జరిగిన అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమానికి బుధవారం పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ గ్రామస్తుల ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. గ్రామస్తులు, అయ్యప్పస్వాములు పసుపులేటి సుధాకర్‌కు ఘనస్వాగతం పలికి ఆయనను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశీస్సులు అందుకున్నారు.పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,టీం పసుపులేటి సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే సమగ్రాభివృద్ధి



**వరికుంటపాడు,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** రాష్ట్ర సమగ్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని వైకాపా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని తూర్పు బోయమడుగుల సచివాలయ పరిధిలో వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు,తూర్పు బోయమడుగుల,తూర్పు చెన్నంపల్లి సర్పంచ్ లు చల్లగొలుసు నాగరాజు,ఎర్రమల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడప కు మన ప్రభుత్వం కార్యాక్రమానికి ముఖ్య అథిధిగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.ముందుగా అలీవేలు మంగాపురం గ్రామంలోని బిసి కాలనీ ఆయన గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ,జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా మీకు చేరుతున్నాయనీ ప్రశ్నించారు.ప్రజలతో మమేకమై వారిలో ఒక్కరిలా మారి ప్రజా సమస్యలను ఎంతో ఓర్పుతో అడిగి తెలుసుకుంటూ వైనాన్ని ప్రజలు మేకపాటి కుటుంబం అంటేనే ప్రజల కుటుంబం అని చర్చించుకున్నారు.ఈ సందర్బంగా స్థానిక నేతలు ఆయనకు బ్రహ్మరథం పడుతూ ,పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించారు.డప్పుల,బాణాసంచా మోతల మధ్య ఘన స్వాగతం పలికారు.అనంతరం తూర్పు బోయమడుగుల గ్రామంలోని ఎస్సీకాలనీలో పర్యటించి గడప గడపలో ప్రజా సమస్యలను తెలుసుకొని సంక్షేమ పథకాల కరదీపికలను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను చేపట్టి ప్రజలను ఆర్ధికంగా బలోపేతం చేశారనీ కొనియాడారు.ఆరోగ్య శ్రీ పథకంలో వైద్య చికిత్సలకు అందించే మొత్తం ను 25 లక్షల రూపాయలకు పెంచి,ప్రజా ఆరోగ్యానికి వైకాపా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమములో మాజీ ఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్,మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, జెడ్పిటిసి సభ్యుడు రావెళ్ళ నాగేంద్ర,సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు,జిల్లా ఈసి మెంబర్ దొంతిరెడ్డి జయసింహారెడ్డి,నాయకులు కుందూరు.కొండయ్య,జక్కం శ్రీనివాసులురెడ్డి,తిప్పిరిబోయిన నారాయణ,దాసరి యర్రా ఓబయ్య, దారపునేని చెన్నారాయుడు,రాయవరపు మధుసూధన్‌రావు,కుమ్మిత ప్రతాప్‌రెడ్డి,బత్తిన కొండమ్మ,యేదుపాటి సరోజనమ్మ,బండారు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకునికి ఆర్థికసహాయం



**ఆత్మకూరు ,డిసెంబర్20, ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి నాయకుడి కు మార్తెకు అనారోగ్యంగా ఉండి ఆపరేషన్ చేయించుకునేందుకు నగదు అవసరమై ఉండడంతో తన సొంత నిధులు లక్షరూపాయలు ఆర్థికసహాయం అందజేశారు.మండలంలోని బి.చిరువెళ్ళ వైసిపి నాయకులు రాపూరు శ్రీనివాసులురెడ్డి కుమార్తెకు అనారోగ్యంగా ఉండడంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ముందస్తు ఆపరేషన్‌నిమిత్తం గతంలోనే 5లక్షలు నిధులు మంజూరు చేయించారు. ఆపరేషన్‌కు మరింత నిధులు అవసరమవుతాయని తెలుసుకున్న ఎమ్మెల్యే మేకపాటి బుధవారం ఆత్మకూరులోని క్యాంప్‌కార్యాలయంలో రావూరు శ్రీనివాసులురెడ్డికి తన సొంత నిధులు లక్ష రూపాయల చెక్కును అందజేసి కుమార్తె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.

## స్వర్ణదీపం చారిటబుల్‌ట్రస్ట్‌కు మారెళ్ల 20వేల ఆర్థికసాయం



**జలదంకి,డిశంబర్20,ప్రభాతవార్త:** జలదంకి మండలం బ్రాహ్మణక్రాక శ్రీవిద్యానికేతన్ కరస్పాండెంట్ మారెళ్ళ బ్రహ్మారెడ్డి స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్‌కు 20వేల ఆర్ధికసాయం అందజేశారు. బుదవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఈసాయం చేశారు.దీనికి ముఖ్యఅతిదిగ హాజరైన మండల విద్యాశాఖాదికారి నాగేశ్వరరావు బ్రహ్మారెడ్డిని అభినందించారు.ఆయన మాట్లాడుతు విద్యార్థులు చిన్నవయస్సునుంచేమానవీయ విలువలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైన వుందని దీనిలో భాగస్వాములు చేయడం జరిగిందన్నారు.విద్యార్థులందరు సహాయ సహకారాలు అందించడం ఎంతైన సంతోషదాయకమన్నారు.పాఠశాలదశనుంచే స్వఛ్చందకార్యక్రమాలలో పాల్గొని అంగవైకల్యం, వృద్యాప్యంలో వున్న వారికి సాయపడడం అలవరచుకోవాలన్నారు.ఈసాయంలో భాగస్వాములైన అందరికి కరస్పాండెంట్ బ్రహ్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.స్వర్ణదీపం చారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్,ఉపాద్యాయులు గౌస్‌బాష,పాల్గొన్నారు.

## సాగునీటి సరఫరాలో అధికారులు పారదర్శకత పాటించాలి



**జలదంకి,డిశంబర్20,ప్రభాతవార్త:** సోమశిల జలాలను కావలి కాలువలకు విడుదల చేసేసమయంలో అదికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి ప్రకటించిన ప్రకారం నీరందిస్తే రైతాంగానికి న్యాయం జరుగుతుందని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజ గోపాలరెడ్డిఅన్నారు.బుధవారం స్థానిక ఎం.పి.డి.ఒ కార్యాలయ సమావేశపు హాలులో సోమశిల అదికారులతో అయన సాగునీటి కేటాయింపులు,షెడ్యూలువంటివాటిపై చర్చించారు.ఈసందర్బంగ సోమశిల ఇ.ఇ శ్రీనివాసరావు మేకపాటికి కాలువకు కేటాయించిన మూడు టి.ఎం.సి నీరు కావలి కాలువద్వారా ఎన్నిచెరువులు,మేజర్‌కాలువలకు అందించనున్నాము వంటివి వివరించారు.పైఅదికారుల ఆదేశాలమేరకు కేటాయించిన నీటిని చివరివరకు చేరాలంటే ఎన్నిక్యూసెక్కులు వంతున విడుదలచేస్తే ఎంత ఆయకట్టుకు అందుతాయి తదితరాలను తెలియజేశారు.ఈప్రకారం అయితేరైతులకు అన్యాయం జరుగుతుందని కనీసం మరో మూడు టి.ఎం.సిలు అదనంగ కేటాయిస్తేనే మండల ఆయకట్టుకు సరిపడా నీరందుతందేకాని మూడే అంటే నష్టపోతామని వేములపాడు సర్పంచ్ కృష్ణారెడ్డి వారి దృష్టికి తీసుకువచ్చారు.మండల వైసిపినేత ఎస్.వి శేషారెడ్డి మాట్లాడుతు కావలి కాలువకు త్రాగునీరు తదితరాలంటే మండలం రైతాంగం తీవ్రంగ నష్టం వాటిల్లుతుందని వారి దృష్టికి తీసుకువచ్చారు.పైగా జలదంకి మేజర్,గౌరవరం,బ్రాహ్మణక్రాక మేజర్‌లకింద రైతులు నార్లుపోసుకొని వేతకువచ్చి వున్నందున ఖచ్చితంగ ఈమేజర్ కాలువలకు నీరు సరఫరాచేయాలని కోరారు.కావలి కాలువ అనగానే మేకపాటి కలుగజేసుకొని రాజకీయ నాయకుల సిఫారసులు ఏమాత్రం పరిగణలోకి తీసుకున్న మీరు కర్షకులకు న్యాయం చేయలేరని కావున అలాంటి వాటికి దూరంగ వుండి పారదర్శకత పాటించాలని స్పష్టంచేశారు.ఏది ఏమైనా త్వరలోనీటికేటాయింపుపై త్వరలో సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతామని అనంతరం సోమశిల ఎస్.ఇతో చర్చించి రైతాంగాన్ని ఆదుకుంటామని రాజగోపాలరెడ్డి బరోసా యిచ్చారు.ఈకార్యక్రమంలో ఇ.ఇ శ్రీనివాసరావుతో పాటు డి.ఇలు,ఎ.ఇలు,మండల పార్టీ అద్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి,పార్టీ జిల్లా ప్రచారకమిటి కన్వీనర్ ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి,జలదంకి సొసైటి అద్యక్షుడు రవిరెడ్డి తదితర నేతలు ఎం.పి.డిఒ శింగయ్య,రైతులు పాల్గొన్నారు.

## ఉదయగిరి సచివాలయంలో ఆరోగ్యశ్రీ కార్డులు అందజేసిన చేజర్ల



**ఉదయగిరి,డిసెంబర్20,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని బిట్-3 సచివాలయ పరిధిలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై యస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదప్రజల పక్ష పాతి అని అందుకే అనేక రకాలపై గొప్ప సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని,దివంగత మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి ఉచిత కార్పొరేట్ వైద్యం అందిస్తే ఆయన కొడుకుగా సీఎం జగన్మోహన్‌రెడ్డి వైయస్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 25లక్షలకు పెంచి 10అడుగులు ముందుకు వేశారని కొనియాడారు.క్యాన్సర్ సంబంధిత వ్యాధులు,రేడియో తెరఫీ వైద్యంలో ఆరోగ్యశ్రీ వలన 5లక్షల వరకు వైద్యం జరిగేదని, తదుపరి వైద్యంకి డబ్బులు లేక చాలామంది చనిపోతున్నారని తెలుసుకున్న జగన్మోహన్‌రెడ్డి చెలించిపోయి,పేదలపక్షపాతి అయిన ఆయన ఆరోగ్యశ్రీ పథకాన్ని 25లక్షలకు పెంచడమే కాకుండా మరెన్నో రకాలనై వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు.ప్రజల గురించి ఇంతలా ఆలోచించే నాయకుడు ఇంతకముందు ఎవరూ లేరని ఇక ముందు రోజుల్లో ఎవరూ రారని ఆయన అన్నారు.స్మార్ట్ కార్డుల రూపంలో ఉన్న ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి జడ్పిటిసి సభ్యులు మోడి రామాంజనేయులు,ఉదయగిరి సర్పంచ్ పావులూరి డాక్టర్ శివకల్ప నారెడ్డి,మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ బాలిబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే విఆర్ఎల సమస్యలను పరిష్కరించండి

**ఉదయగిరి,డిసెంబర్20,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఎ ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21వ తేదీన తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా విఆర్ఎల సంఘం అధ్యక్షులు ఆర్.దుర్గయ్య మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా విఆర్ఎల సమస్యలను ఒక్కటి కూడా పరిష్కారం చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని తెలిపారు.2017 మార్చి 24వ తేదీన ప్రతిపక్షనేతగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి విఆర్ఎల దీక్షా శిభిరంలోకి వచ్చి అధికారంలోకి రాగానే విఆర్ఎల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరగిందని తెలిపారు.రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో దిగువ స్థాయిలో పనిచేస్తూ ప్రజలకు నిత్య సంబంధాలు కలిగి ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు.ఈ నెల 21వ తేదీన నిర్వహించే దీక్షకు కార్మిక అనుబంధ సంఘాలు మద్దతు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ నెల 28వ తేదీ కలెక్టరేట్లో ధర్నా నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామరెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజనప్రధాన కార్యదర్శిగా షేక్.గాజుల తాజుద్దీన్



**ఉదయగిరి,డిసెంబర్20,ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో బుధవారం సాయంత్రం జడ్పిటిసి సభ్యులు,ఉయదగిరి పట్టణ అధ్యక్షులు షేక్.గాజుల తాజుద్దీన్ ఇంటి ఆవరణలో పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గాజుల తాజుద్దీన్ మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తమపై నమ్మకంతో,అభిమానంతో వైయస్సార్ కాంగ్రెస్‌జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా షేక్.గాజుల షర్ఫుద్దీన్,వైయస్సార్ మైనారిటీ విభాగం కార్యదర్శిగా షేక్.మహ్మద్ కరీం,జిల్లా డాక్టర్‌విభాగం కార్యదర్శిగా డాక్టర్ మస్తాన్,వైయస్సార్ కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శిగా బి.రామయ్య ,వైయస్సార్ కాంగ్రెస్ విద్యార్థి విభాగం కార్యదర్శిగా షేక్.అన్సర్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన(ఎస్టి) విభాగం కార్యదర్శిగా కాకి రమణయ్య,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కార్యదర్శిగా మల్లీశ్వరి తదితరులను నియమించినందుకు తాగేపల్లిలోని కేంద్ర కార్యాలయ రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశానుసారం ప్రకటించిన సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గాజుల తాజుద్దీన్ వారందరినీ శాలువాలతో పూలమాలలు వేసి సత్కరించినట్లు తెలిపారు.ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ విజయానికి కారకులైన వారికి సముచిత స్థానం అందజేస్తున్నారని తెలిపారు.వైసీపీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## పేదలపట్ల దాతృత్వం చాటుకున్న నల్లిపోగు ప్రసాద్



**ఉదయగిరి,డిసెంబర్20,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని బిఎమ్‌సి కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నల్లిపోగు ప్రసాద్ రాబోయే క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఉదయగిరిలో గల మధర్‌తెరిస్సా ఫౌండేషన్‌లోని వారికి బియ్యం,కూరగాయలు వితరణగా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అంటే పేదవారిని ఆదరించడమని, వారి ఆకలిని తీర్చడమని తెలిపారు.పేదలను ఆదుకున్నప్పుడే నిజమైన క్రిస్మస్ పండుగ జరుపుకున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎమ్‌సిబి సంఘ కాపరి పి.సుధీర్‌కుమార్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్,అశోక్,సునీల్,కిషోర్ సామ్రాట్,జోసఫ్,రోశయ్య, విద్యాసాగర్,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కుటుంభాలకు తుఫాన్ సాయం



**వెంకటాచలం,డిసెంబరు20ప్రభాతవార్త** మండలంలోని చవటపాళెం గ్రామంలో తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన 35 గిరి జన కుటుంబాలకుబుదవారం నవజీవన్ ఆర్గనైజేషన్ మరియు బ్రిడ్జి స్టోన్ ఇండియా వారి సౌజన్యంతో తుపాన్ సాయం అందజేశారు. ఇందులో బాగంగా ఒక్కొక్కరికి 15 కేజిల బియ్యం, 16 రకాల వంట సామాగ్రి అయిన నూనే,చింతపండు, పప్పుధాన్యాలు,సబ్బులు, చక్కెర, బెల్లం, టవలు మొదలైన పలు రకాల సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంగ్రామీణ పర్యావరణం, వ్యవసాయ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. తుఫాన్ సాయం గిరిజనులైన తమకు అందజేయడం పట్ల గిరిజనలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ సంస్థ చైర్మన్ ,ఎన్‌జిఓ జిల్లా కోఆర్డినేటర్ కె.సహదేవయ్య,బ్రిడ్జిస్టోన్ ఇండియా సిఎస్ఆర్ టీమ్ మెంబర్ వైభవ్,ఎన్‌జీఓ సి.రవి,గ్రామీణ పర్యావరణం,వ్యవసాయ అభివృద్ధి సంస్థ ఆధ్యక్షుడు ఆరుముళ్ల మురళీ తదితరులున్నారు.

## వైసిపి విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షునిగా పెంచల నాయుడు



**వెంకటాచలం,డిసెంబర్20ప్రభాతవార్త** వైఎస్ఆర్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షునిగా సర్వేపల్లి నియోజక వర్గానికి చెందిన గున్నపనేనిపెంచల నాయుడును పార్టీ ఆధ్యక్షుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో వ్యవసాయ శాఖా మంత్రికాకాణీ గోవర్ధన్ రెడ్డి అశిస్సులతో నియమించారు. గతంలో పెంచల నాయుడు 2015 నుండి 2023 వరకు వైసిపి విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వున్నారు.

## నిరాశ్రయులైన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**నెల్లూరుటౌన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త** అమ్మ ప్రేమ చారిటుబల్ ట్రస్టు చైర్మన్, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న నిరాశ్రయులైన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. నెల్లూరు నగరంలోని అయ్యప్ప గుడి, వేదాయపాలెం, రాజరాజేశ్వరమ్మ గుడి తదితర ప్రాంతాల్లో మెయిన్ రోడ్డు పక్కన ఉన్న నిరాశ్రయులైన పేద వాళ్లకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ ఎంబేటి మైఖేల్, టీడీపీ బీసీ సెల్ నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఆర్గనైజర్ సెక్రటరీ మళ్ళీ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా నేతగా ఆదినారాయణరెడ్డి



**వలేటివారిపాలెం డిశంబరు 20,ప్రభాతవార్త** మండలంలోని కుగ్రామమైన కాకర్లపాలెం గ్రామనివాసి స్వర్గీయ ఉండేల అంజిరెడ్డి కుమారుడు ఆదినారాయణరెడ్డిని నెల్లూరు జిల్లా వైఎస్సార్ సేవాదళ్ జాయింట్ సక్రటరీగా నియమించడం పట్ల పలువురు హర్షం, అభినందనలు వ్యక్తంచేస్తున్నారు.చుండి మోడల్ స్కూలు మాజీ చైర్మన్ పెయ్యల మల్లికార్జున్, యాదవ సంఘం నేతలు పెయ్యల హరిబాబు,చప్పిడి రాధాకృష్ణతో కాకర్లపాలెంకు చెందిన పలువురు బందుమిత్రులు ఆయనకు అభినందనలు తెలిపారు.అదేవిధంగా ఈ పదవి రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డితోపాటు వైఎస్సార్ నెల్లూరు జిల్లా అధ్యక్షకార్యదర్శులకు ఆదినారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## అందరి సహకారంతో శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం అభివృద్ధి



**బిట్రగుంట, డిసెంబరు 20 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని శ్రీ చెన్నకేశవ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని అందరి సహకారంతో ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతానని స్వర్గీయ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బచ్చు కృష్ణకుమార్ తెలిపారు. దేవస్థాన సింగల్ ట్రస్టీగా బుధవారం ఆయన ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ఈ ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారంగా ట్రస్ట్ ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. గ్రామస్తులు కూడా సహకరిస్తే ఈ దేవస్థానాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. జిల్లా దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు దేవస్థాన అభివృద్ధికి కృషి చేసేందుకు ముందుకు వచ్చిన బచ్చు కృష్ణకుమార్‌ని సింగల్ ట్రస్టీగా నియమించడం జరిగిందన్నారు. కొండబిట్రగుంట దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి మాట్లాడుతూ కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన దేవస్థాన చట్టానికి అనుగుణంగా ఈ నియామకం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బచ్చు కృష్ణకుమార్ సతీమణి సంధ్య, దేవాదాయ ఇన్స్‌పెక్టర్ చైతన్య, కొండబిట్రగుంట దేవస్థానం కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ, వైసిపి సీనియర్ నేతలు టి.పెంచలయ్య, పర్రి అంకులయ్య, వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్, డాక్టర్ ఆనందసాగర్, దేవస్థాన అర్చకులు పార్ధసారధి ఆచార్యులు, బోగోలు శ్రీ షిర్డీ సాయిబాబా మందిర సేవకులు పాల్గొన్నారు.

## సిఎం జన్మదినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే



**ఆత్మకూరు ,డిసెంబర్20,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం 10గంటలకు జరిగే జగనన్న జన్మదిన వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని విక్రమ్‌రెడ్డి కోరారు. బుధవారం ఆత్మకూరు మున్సిపల్‌పరిధిలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల మైదానం లో జరుగుతున్న ఏర్పాట్లను ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రజలందరికీ మానిఫెస్టో అంటే గౌరం పెంచిన ముఖ్యమంత్రి జన్మదినవేడుకలను సంక్షేమ పథకాలను అందుకున్న ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో జరుపుకుంటారని అలాంటి జగనన్న జన్మదిన వేడుకలను అందరం సమిష్టిగా ఓ పండుగలా నిర్వహిద్దామన్నారు. ఈసందర్భంగా పలు సేవా కార్యక్రమాలు, మొక్కలు నాటడం, అన్నదానం, రక్తదానం, కేక్‌కటింగ్, విద్యార్థులకు టాబ్‌ల పంపిణీ, పట్టాల పంపిణీ, నూతన ఆరోగ్యశ్రీకార్డుల పంపిణీ, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని నాయకులకు సూచించారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వంటా వార్పుతో అంగన్‌వాడీల నిరసన



**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త** : కనీస వేతనం 26 వేలు చెల్లించాలని , తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం స్పందించకపోవడంతో దీనికి వారు వివిధ రూపాల్లో నిరసన తెలియజేస్తున్నారు. బుధవారం అంగన్‌వాడీ సిబ్బంది ధర్నా చేయడంతో పాటు సమ్మె చేస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకు కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరు చేస్తున్న దీక్ష బుధవారం 9వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు మహిళా సంఘం సీనియర్ నాయకురాలు జక్కా శేషమ్మ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పట్టు వదలకుండా 9 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. తమ న్యాయమైన కోర్కెలు నెరవేర్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీల కార్యకర్తలు, ఆయాలు ఐక్యంగా పోరు సాగిస్తున్నా ముఖ్యమంత్రికి కనీసం చీమ కుట్టినట్టుగా కూడా లేదన్నారు. అధికారంలోకి రాక ముందు తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కాలయాపన చేయడమే కాకుండా ఉద్యమాన్ని అణచాలని ప్రభుత్వం దశ్చర్యలకు పాల్పడుతుందన్నారు. తాళాలు పగులకొట్టి తమ ఇష్టానుసారంగా ఈ ప్రభుత్వం చేయడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ జిల్లా యూనియన్ నాయకులు ఎల్‌వీ శేషమ్మ, వై. సుజాతమ్మ, విజయమ్మ, ప్రజా నాట్యమండలి నాయకులు శేషయ్య, సుబ్బారావు, బుజ్జయ్య, తదితరులు ఉన్నారు.

## రావూస్‌లో ప్రాంగణ ఎంపికలకు విశేషస్పందన



**నెల్లూరు,డిసెంబరు20 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక రావూస్ డిగ్రీ కళాశాలలో రెండురోజులపాటు ప్రముఖ్య ఎన్‌ఎంసీ కంపెనీ అయిన టిసిఎస్ సంస్థ నిర్వహించిన ఉద్యోగమేళాకు అభ్యర్ధుల నుండి విశేష స్పందన లభించింది. ఈ మేళాలో నాలుగు జిల్లాలకు చెందిన బిఎస్సీ, బికాం,బిబిఏ బిఎస్సీ ఎల్ఎస్ పూర్తి చేసిన సుమారు ఐదువందలకు పైగా అభ్యర్ధులు పాల్గొన్నారు. టిసిఎస్ హెచ్‌ఆర్ అవినాష్, వారి సిబ్బంది అభ్యర్థులకు వ్రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, స్కిల్‌టెస్టులను నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రావూస్ విద్యాసంస్థల డైరెక్టర్ వై.శివసంకేత్ మాట్లాడుతు తమ విద్యార్ధులకు ఉత్తమ విద్యను అందించటంతోపాటూ ఉద్యోగ,ఉపాధి కల్పనలో కూడా ప్రథమ స్థానంలో తమ సంస్థ నిలుస్తుందన్నారు. నాలుగు జిల్లాల్లో టిసిఎస్ సంస్థ తమ రావూస్ విద్యాసంస్థను ఉద్యోగ మేళా నిర్వహించేందుకు ఎంపిక చేయటం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్దల సిఈఓ ఎన్.శివారెడ్డి, సంస్థ ప్రతినిధులు, టిసిఎస్ హెచ్‌ఆర్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 24న నాన్‌మెడలిస్ట్ ఓపెన్ మెన్ డబుల్స్ బ్యాట్మింటన్ టోర్నమెంట్



**నెల్లూరు,డిసెంబరు20 ప్రభాతవార్త-విద్య** ఈనెల 24న నగరంలోని స్థానిక నెల్లూరుక్లబ్ నందు నిర్వహించనున్న జిల్లా నాన్ మెడలిస్ట్ ఓపెన్ మెన్ డబుల్స్ బ్యాటి ్మంటన్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయా లని ఆంధ్రాప్రదేశ్‌రాష్ట్ర బ్యాట్మింటన్ అసోసియేషన్ అధ ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ పేర్కొన్నారు. బుధ వారం నగరంలోని స్థానిక ఆయన కార్యాలయంలో టోర్నమెంట్ ట్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముక్కాల మాట్లాడుతు ఈ టోర్నమెంట్ లో అండర్ 18, నుండి 55 సంవత్సరా ల వయస్సు ఉన్న వారు పాల్గొన వచ్చున్నారు. నిర్వాహకులు మాట్లాడుతు ఈనెల 23వ తేదీ సాయంత్రం వరకు పోటీలో పాల్గొనే వారు వారి పేర్లను నమోదు చేసుకోవచ్చని, 24న ఉయదం 7 గంటలనుండి పోటీలు ప్రారంభం అవుతాయన్నారు. మరిన్ని వివరాలకు 996682000 నెంబర్‌కు కాల్ చేయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున, శివారెడ్డి, షమ్మోర్, నారాయణరావు, రత్నాకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

**సంగం డిసెంబర్ 20 ప్రభాతవార్త** రైతులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. సంగంలో కెఎం కేఫ్ వద్ద అందరితో కలిసి సరదాగా టీ త్రాగిన అనంతరం ఆయన రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువ కింద ఉన్న తమకు సాగునీరు అందడం లేదని రైతులకు ఎమ్మెల్యే వద్ద విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన వెంటనే కావలి కాలువ ఏఇ రమణయ్యను అక్కడికి పిలిపించుకొని రైతులకు సాగునీటి ఇబ్బం దులు లేకుండా చూడాలని చెప్పారు. ఈకార్యక్ర మంలో ఆయన వెంట వైసిపి నాయకులు కంఠాబత్తినన రఘునాదరెడ్డి, మానికల చందు, సంగం నాయకులు తదితరులున్నారు.



## సిమెంట్‌రోడ్డుకు శంకుస్ధాపన చేసిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ

**బుచ్చి డిసెంబర్ 20 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని 20 వవార్డులో సిమెంట్ రోడ్డుకు చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ టెంకాయకొట్టి శంకుస్ధాపన చేశారు. ఈకార్యక్రమం 20 వవార్డు కౌన్సిలర్ శ్రీదేవి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడుతు గడగడపకు కార్యక్ర మంలో 10 లక్షల రూపాయాలను, ఎంపి నిదుల నుండి 15 లక్షల రూపాయాలతో ఈరోడ్డును కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మంజూరు చేశారని ఆమె తెలిపారు. ఎమ్మెల్యేకి వారు ప్రత్యే కంగా ధన్యవాదాలు తెలిపారు. వైసిపినాయకులు కత్తి పెంచలయ్య, స్దానిక ప్రజలు పాల్గోన్నారు.



## వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నల్లూరు రమేష్



**కావలి, డిసెంబరు 20 ప్రభాతవార్త** వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర సహా య కార్యదర్శిగా కావలి ప్రముఖ బంగారు వ్యాపారి నల్లూరు రమేష్‌ను నియమించారు. ఆయనను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఈ పదవిని కట్టబెట్టారు. బంగారు వ్యాపారుల సంఘం రాష్ట్ర నేతగా, కావలి సంఘం అధ్యక్షులుగా నల్లూరు రమేష్ కొనసాగుతున్నారు. ఆయ నకు వాణిజ్య విభాగంలో రాష్ట్ర పదవి రావడంతో బంగారు, కుదవ వ్యా పారస్తులు, పట్టణంలోని ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా నల్లూరు మాట్లాడారు. తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర పదవిని ఎమ్మెల్యే ఇచ్చారన్నారు. ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వాణిజ్య విభాగం అభివృద్ధికి పాటుపడతానన్నారు.

# వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కావలి, డిసెంబరు 20 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో 13వ వా ర్డుకు చెందిన అర్హులైన లబ్దిదారులకు డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. వైఎస్ఆర్ ఆరోగ్య పథకం ద్వారా కొన్ని వేల మంది ప్రజల కు స్పెషలిస్ట్ డాక్టర్ల చేత వైద్యం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. తండ్రికి తగ్గ తనయుడుగా జగనన్న కొనియాడబడుతు న్నారన్నారు. 25 లక్షల వరకు ఆపరేషన్‌కు అయ్యే ఖర్చు ప్రభుత్వం భరిస్తుందన్నారు. కావలి నియోజకవర్గంలోని పేదలు ఆరోగ్యశ్రీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, ఆర్‌కె దాబా కృష్ణారెడ్డి, జంపాని రాఘవులు, పులిచక్రపాణి, రజని, శ్రీనివాసు లురెడ్డి , రామ మోహన్, సచివాలయ సిబ్బంది, డాక్టర్లు, ఎఎన్‌యంలు పాల్గొన్నారు.



# జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలి

**కావలి, డిసెంబరు 20 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గద్దెనెక్కించాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. కావలి మున్సిపాల్టీ పరిధి లోని 14వ వార్డులో వైసిపి నేత, శ్రీశైలం బోర్డు పాలకమండలి సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి హారతులు ఇచ్చారు. మేళతాళాలతో ఆయనకు కేతిరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వైసిపి నేతలతో వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపాల్టీ పరిధిలోని 40 వార్డుల వైసిసి ఇన్‌చార్జులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## పడుగుపాడు ఉపసర్పంచ్‌ను అభినందించిన జెడ్పీటీసీ



**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త** : జిల్లా పార్టీ అధ్యక్షు డు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి ఆశీస్సులతో జిల్లా మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పడుగుపాడు ఉపసర్పంచ్ షేక్ అహ్మద్‌ను బుధవారం జెడ్పీటీసీ సభ్యురాలు అభినందించి శాలువా, బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# బృందావనం వస్త్ర వ్యాపారి చక్కా నివాసంలో భారీ చోరీ అటకెక్కినట్లేనా !

## 8 నెలలైనా దుండగుల జాడ కనిపెట్టలేని పోలీస్ !!

**కావలి, డిసెంబరు 20 ప్రభాతవార్త** పటిష్టమైన సెక్యూరిటీలో వున్న కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రముఖ వస్త్ర వ్యాపారి చక్కా సూరి నివాసంలో జరిగిన భారీ చోరీ అటకెక్కేనా అన్న అనుమానాల్ని కావలి వస్త్ర వ్యాపారస్తులు, బృందావనం కాలనీ వాసులు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజే డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డికి ఈ చోరీ ఓ సవాల్‌గా మారింది. ఈ ఏడాది ఏప్రిల్ 16వ తేది గుర్తు తెలియని దుండగులు రౌండ్‌ది క్లాక్ పహారాలో వున్న బృందావనం కాలనీలోకి ప్రవేశించి దాదాపు 2 కోట్ల రూపాయల బంగారు నగలు, నగదును అపహరించి పోలీసలకు సవాళ్లు విసిరారు. యజమానులు ఇంట్లో నిద్రిస్తుండగా దుండగులు చాకచక్యంగా తలుపులు తెరిచి ఇనుప పెట్టెలో భద్రపరిచిన బంగారు వసువులన్ని అపహరించారు. యథేచ్ఛగా వెళ్లిపోయారు. ఈ చోరీ భాగోతం బయటపడటంతో జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డితో పాటు పలువురు డిఎస్పీలు, సిఐలు, ఐడి పార్టీ పోలీసులు, పోలీస్ కుక్కలు సంఘటన ప్రదేశాన్ని పరిశీలించాయి. ఈ చోరీ జిల్లాలోనే ఆనాడు తీవ్ర సంచలనం సృష్టించింది. చోరీ జరిగి 8 నెలలు పూర్తయినా దుండగుల ఆచూకి కనిపెట్టడంలో పోలీసులు ఘోరంగా వైఫల్యం చెందారన్న విమర్శలు వెల్లువెత్తాయి. పోలీసులు ఇంత పెద్ద మొత్తంలో చోరీ చూపించలేమని 111 సవర్లు నగలు పోయినట్లు కేసు నమోదు చేశారు. దుండగులు దొరికితే పోయిన సొత్తు అంతా ఇప్పిస్తామని పోలీస్ అధికారులు హామీ ఇచ్చారు కూడా. పోయిన సొత్తు ఇప్పించాలంటూ జిల్లా ఎస్పీని, డిఎస్పీలను పలుమార్లు కలిశారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన వస్త్ర వ్యాపారి చక్కా సూరి పది, పదిహేను సార్లు బృందావనం కాలనీ వాసులతో ఎమ్మెల్యేని కలిశారు కూడా. ఇంతపెద్ద స్థాయిలో చోరీ జరగడంతో కుటుంబ సభ్యులు నాటి నుంచి నేటి వరకు నిద్రాహారాలకు స్వస్తి చెప్పి ఆలోచనలకు లోనయ్యారు. దుండగులు అక్కడ వున్నారు, ఇక్కడ వున్నారు అంటూ పోలీసులు కార్లు పంపమన్నా కూడా ఈ వ్యాపారి పంపించడం జరిగింది. ఈ చోరీని ఛేదించి సొత్తు అప్పజెప్పి ఆదుకోవాలని పోలీసుల్ని వేడుకుంటున్నారు. ఇదిలావుంటే కావలి పట్టణంలో గతంలో కోర్టు సెంటర్‌లో నివసిస్తున్న పోస్టల్ ఉద్యోగి, కుదవ వ్యాపారి అమరా సుబ్బారావు నివాసంలో భారీ చోరీ జరిగింది. దుండగులు దొరకలేదని ఫైల్ క్లోజ్ చేశారు కూడా. ఆ తర్వాత మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బావ, రైతు నాయకుడు కేతిరెడ్డి రామకోటారెడ్డి నివాసంలో భార్యాభర్తల్ని కట్టేసి దుండగులు భయానక వాతావరణాన్ని సృష్టించిన కేసు నేటికీ అతిగతి లేదు. ఈ సంఘటన పాతవూరులోని కేతిరెడ్డి నివాసంల జరిగింది. దీంతో ఆ చోరీల లాగే ఈ చోరీ కూడా అటకెక్కిందా అన్న అనుమానాల్ని కావలి ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు భారీ చోరీలు. పోలీసులు ఈ చోరీని ఒక సవాల్‌గా తీసుకొని ఛేదిస్తారా కాలం వెళ్లబుచ్చుతారా అన్నది వేచిచూడాల్సి వుంది.